# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి- డిఎస్పీ శ్రీనివాసులు


రికార్డులను పరిశీలిస్తున్న డిఎస్పీ శ్రీనివాసులు

**బత్తలపల్లి, జూన్ 10 ప్రభాతవార్త :** మండలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిఎస్పీ శ్రీనివాసులు పోలీసు సిబ్బందికి సూచించారు. శనివారం బత్తలపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్‌లో కేసుల వివరాలు, సిడి ఫైల్, పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. గ్రామాలలో ఫ్యాక్షన్, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, వాటిపై దృష్టి సారించి, అవసరమైన చోట్ల వేగనిరోధకాలు వేయించాలన్నారు. వాహనదారులు రోడ్డుభద్రతా ప్రమాణాలు పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలను వివరించినట్లు తెలిపారు. క్రైమ్‌రేటు తగ్గించేందుకు వుపక్రమించాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ తనిఖీలలో సిఐ మన్సూరుద్దీన్, ఎస్ఐ శ్రీహర్షలు వున్నారు.

## బాధిత కుటుంభాలకు శ్రీరాం పరామర్శ

**బత్తలపల్లి, జూన్ 10 ప్రభాతవార్త :** మండలంలో వివిధ కారణలతో మృతి చెందిన, అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబాలను టిడిపి నియోజకవర్గఇంచార్జ్ పరిటాలశ్రీరాం పరామర్శించారు. శనివాం మండలలోని రామాపురం గ్రామానికి చెందిన చెన్న కేశవులు అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆయన ఇంటికి వెళ్లి చిప్రటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంభసభ్యులను పరామర్శించారు. సంగాల పంచాయి తీలోని కొత్తకట్టకు చెందిన బోయ జింకల నారప్ప అనారోగ్యంతో బాధపడుతూ విశ్రాంతి తీసుకుం టుండగా ఆయన ఇంటికి వెళ్లి వరామర్శించారు. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని కుటుంభసభ్యులకు తెలియజేశారు. ఆయన వెంట మండలకన్వీనర్ నారాయణరెడ్డి,చల్లాశ్రీనివాసులు, సురేంద్ర,చౌదరి, సుబ్బరాయుడు, వెంకటరామడు, వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి వున్నారు.


మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పరిటాల శ్రీరాం


అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శిస్తున్న పరిటాల శ్రీరాం

## గురుపౌర్ణిమ రోజున షిరిడీలో అన్నదానం

**కొత్తచెరువు, జూన్ 10, ప్రభాతవార్త :** పవిత్రపుణ్య క్షేత్రమైన షిరిడీలో ప్రతి సంవ త్సరం గురుపౌర్ణమి రోజున నాలుగు రోజుల పాటు అన్నదానం నిర్వహిస్తున్నట్లు భక్తులు తెలియజేశారు. శనివారం భగవాన్ శ్రీ షిరిడీ సాయి బాబా ప్రతిమను వెండి రథంపై ఊరేగిస్తూ కొత్తచెరువులో భిక్షాటన చేశారు. ఇలా భిక్షాటన ద్వారా వచ్చిన మొత్తంతో గురుపౌర్ణమి రోజు నుండి నాలుగు రోజుల పాటు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా భక్తాదులు స్వామి వారికి మొక్కుబడులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.


షిరిడీ సాయి రథంతో బిక్షాటన చేస్తున్న భక్తులు

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి


విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న దృశ్యం

**కొత్తచెరువు, జూన్ 10, ప్రభాతవార్త :** గ్రంథలయాలు విజ్ఞాన భాండాగారాలని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కొత్త చెరువు శాఖ గ్రంథాలయ అధికారి జయరాం పేర్కొన్నారు. నెల రోజుల పాటు జరుగుతున్న సమ్మర్ క్యాంప్‌లు ఆదివారంతో ముగియనున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిఆల్ల ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ లాజర్ హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా సమ్మర్ క్యాంప్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాటాకుల మహమ్మద్, రాఘవ, రాజేష్, భాస్కర్, సుబ్రమణ్యం, రమేష్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## అభిమానుల ఆప్యాయత మరచి పోలేనిది -సామకోటి ఆదినారాయణ

**పుట్టపర్తిరూరల్, జూన్ 10, ప్రభాతవార్త :** తనపై ప్రత్యేకంగా అభిమానులు చూపే అప్యాయతా అనురాగాలు మరచి పోలేనివని శ్రీసత్యసాయి జిల్లా తెదేపా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలియజేశారు. శనివారం సామకోటి ఆదినారాయణ 43వజన్మదినం సందర్భంగా పలువురు అభిమానులు, తెదేపానాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్చాలు అందించిన ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సామకోటిఆదినారాయణ మాట్లాడుతూ, సీనియర్ రాజకీయ నాయకుడిగా, కురుబ సంఘం నాయకుడిగా శ్రీ సత్యసాయి జిల్లాలో తనకు ఆరాధించే అభిమానులు, శ్రేయోభిలాషులు లభించడం పూర్వజన్మ సుకృతమన్నారు. 2014లో కాంగ్రెస్ పార్టీ గడ్డు పరిస్థితుల్లో ఉండగా, పుట్టపర్తి నియోజకవర్గ కా ంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచానని, అలాగే 2019లో తెలుగుదేశం పార్టీలోకి చేరినప్పటి నుండి ఇప్పటి వరకు శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా తిరుగుతూ బిసి సామాజిక వర్గాలతోపాటు అన్నివర్గాల ప్రజలను కలుపుకొని ఎన్నో సేవా కార్యక్రమాలు, కష్టసుఖల్లో పాలుపంచుకున్నట్లు తెలియజేశారు. ఈ యేడాది జనవరి 4వ తేదిన పెనుకొండ బాబయ్య స్వామి దర్గా ఆవరణంలో అక్కడి మత పెద్దలు తన సేవాకార్యక్రమాలుగుర్తించి అవార్డుతో పాటు, దుశ్శాలువతో సత్కరించిన విషయం గుర్తు చేశారు. తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు, నాయకులు,కార్యకర్తలు ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి అమ్మనేని కేశవ నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రామాంజినేయులు, తెదేపా నాయకులు హరినాథ్ చౌదరి, ఈనాడుగంగాధర్, బేకరీనాయుడు, మైనారిటీనాయకులు సాదక్‌వలి, లింగప్ప, చౌదరి, నరసింహులు, ఊరువాకిలి వెంకటేష్, మహేష్, మొండి మదన్, గంగాధర్, నరేష్,హరి,గిరిక విజయ్, జగదీష్, భాస్కర్ తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


సామకోటి ఆదినారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు, నాయకులు

# విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచిన వైకాపా ప్రభుత్వం

- విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నుంచి వైకాపా ప్రభుత్వ దోపిడి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, జూన్ 10 ప్రభాత వార్త :** రాష్ట్రంలో విద్యుత్ కోతలతో రైతుల నడ్డి విరుస్తున్న వైకాపా ప్రభుత్వం త్వరలోనే ప్రజలు బుద్ది చెబుతారని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం విలేకరుల సమావేశంలో ఎ మ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రంలో విద్యుత్ రంగం నిర్వీర్యంమైందని, విద్యుత్ కోతలతో ప్రజలు, రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆరోపించారు. తేదేపాహయాంలో విద్యుత్‌రంగంలో సంస్కరణలు అమలుచేసి దేశంలో మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రంగా ఏపిని నిలిపామని ఆయన తెలిపారు. 2014లో 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్‌లోటు ఉంటే 2019నాటికి మిగులువిద్యుత్ సాధించామనిచెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల కన్వీనర్లు మనోహర్, లక్ష్మీనారాయణ, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు భక్తర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణను కలుసుకున్న నాయకులు

**పుట్టపర్తిటౌన్, జూన్ 10, ప్రభాతవార్త :** ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బేకరీ గంగాధర్, ఐటిడిపి జిల్లా నాయకులు కొత్తపల్లి జయప్రకాష్‌లు వేరువేరుగా కలుసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం బాలకృష్ణ 63వ వసంతంలోకి అడుగిడిన సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందించి శభాకాంక్షలు తెలపడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నటుడిగా కళాసేవలో, ఎమ్మెల్యేగా ప్రజా సేవలో బాలయ్య ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఆయన నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. 63 యేళ్ళ వయస్సులో కూడా బాలయ్య సినీ ప్రేక్షకులను ఆలరింపజేస్తూ లక్షలాది ప్రజల అభిమానంను చూరగొంటూ, ప్రజా సేవలో కూడా ప్రజల మన్ననలను పొందుతున్నారని కొనియాడారు.


బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

## ఆదర్శ పాఠశాలలో ఆదివారమే పరీక్ష

**అగళి, జూన్ 10 ప్రభాతవార్త :** 5వ తరగతి ఉత్తీర్ణులై 6వ తరగతిలో ఆదర్శ పాఠశాలలో చేరే విద్యార్థులకు ఆదివారం 10 గంటల నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ చక్రధర్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ రవికుమార్ తెలిపారు. అందుకు సంబంధించిన ప్రశ్న పత్రాలను అగళి పోలీస్‌స్టేషన్‌లో లాకర్‌లో భద్ర పరిచామని తెలిపారు. పరీక్షకుహాజరయ్యే విద్యార్థులు ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్‌చేసుకుని పరీక్ష కేంద్రానికి ఉదయం 9 గంటలకే హాజరు కావాలని పరీక్షల చీఫ్ చక్రధర్ తెలిపారు. విద్యార్థులు ఈవిషయాన్ని గమనించగలరని అందులో సూచించారు.

## కర్ణాటక మంత్రికి వాల్మీకి అంతరాష్ట్ర కోఆర్డినేటర్ శుభాకాంక్షలు


శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**అగళి, జూన్ 10 ప్రభాతవార్త :** అంతరాష్ట్ర బోయ వాల్మీకి సంఘం కోఆర్డినేటర్ మంజునాథ్‌తోపాటు ఆ సంఘం నాయకులు అనిల్‌కుమార్, కర్ణాటక రాష్ట్రం మంత్రి సతీష్ జార్ఖివలిని సన్మానించడంతోపాటు శుభాకాంక్షలు తెలిపారు. గత 30 ఏళ్లుగా నిరాటంకంగా ఎమ్మెల్యేగా గెలుస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని, అదే విధంగా ఆంధ్రరాష్ట్రంలో ఉన్న బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి తమవంతు సహకారం అందివ్వాలని మంజునాథ్ కోరారు. అదే విధంగా అనంతపురం, కర్నూలు జిల్లాల మహిళలు ముఖ్యంగా బెంగుళూరు గార్మెంట్స్‌లో పని చేస్తున్నారని, అలాంటి మహిళలకు కూడా కర్ణాటక ప్రనభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుకూలంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంజునాథ్ మంత్రిని కోరారు.

## ఘనంగా ఎస్ఎల్ఎ బాలకృష్ణ జన్మదిన వేడుకలు

**మడకశిర టౌన్, జూన్ 10 ప్రభాత వార్త :** నందమూరి వారసుడు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను పట్టణంలో శనివారం తెలుగు తమ్ముళ్ల బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబరాన్ని అంటే విధంగా ఘనంగా సంబరంగా జరుపుకున్నారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గం సమన్వయకర్త, గుండుమల తిప్పేస్వామి నేతృత్వంలో ఆయన అనుచర గణం బాలయ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లామైనార్టీ అధ్యక్షుడు భక్తర్, కన్వీనర్ లక్ష్మినారాయణ, కోట్ల రంగేగౌడ్, కల్లుమరి సర్పంచు గంగమ్మ నాగరాజు, కౌన్సిలర్ ఉమాశంకర్, ఐటిడిపి తాలూకా అధ్యక్షుడు కాంతరావు, సుబ్బారెడ్డి, కంబాలపల్లి శీను, వడ్డే రఘురాం తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో పార్టీ కార్యాలయాల్లోను జన్మదిన వేడుకల కేక్‌ను కట్ చేసుకుని ఒకరినొకరు తినిపించుకుంటూ జై బాలయ్య, జైజై బాలయ్య అన్న నినాదాలతో మారు మ్రోగెలా అట్టహాసంగా వేడుకలు జరుపుకున్నారు.


బాలయ్యబాబు జన్మదినం వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెలుగు తమ్ముళ్లు

## వైఎస్ఆర్ భీమా రేషన్‌కార్డు యజమానికి మాత్రమే

**అగళి, జూన్ 10 ప్రభాతవార్త :** ప్రభుత్వం వైఎస్ఆర్ భీమా పథకాన్ని అమలు చేస్తోంది కానీ అందులో సవాలక్ష ఆంక్షలను విధించినట్లు తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. వైఎస్ఆర్ భీమాను వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వం రేషన్‌కార్డులో యజమానికి మాత్రమే వర్తించే విధంగా జీవో జారీ చేసిందని, ఇది ఎంత వరకు సమంజసమని తెలుగుదేశం నాయకులు ప్రశ్నిస్తున్నారు. రేషన్‌కార్డులో ఐదు మంది ఉన్నా.. 8 మంది ఉన్నా.. ముగ్గురు ఉన్నా.. అందరికీ వైఎస్ఆర్ భీమా వర్తించే విధంగాచర్యలు తీసుకోకుండా అందులో కూడా కోత విధజంచడం ఎంత వరకు సమంజసం అన్నారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో రేషన్‌కార్డు హెడ్డుతోపాటు రేషన్‌కార్డులోని సభ్యులందరికీ చంద్రన్న భీమా వర్తించేదని, ఈ వైఎస్ఆర్ ప్రభుత్వం కూడా కార్డులో ఉన్న వారికి భీమా వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు.

# వారంలోపు వాటర్‌షెడ్ పెండింగ్ నిధులు చెల్లింపు

- రాష్ట్ర వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ పి.వి.ఆర్.యం.రెడ్డితో భేటీ అనంతరం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి


రాష్ట్ర వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ పి.వి.ఆర్.యం.రెడ్డితో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, జూన్ 10 ప్రభాతవార్త :** 2019 సంవత్సరం నుండి వాటర్‌షెడ్ ఫారమ్‌పాండ్స్ కింద ఉరవకొండ, గుంతకల్లు నియోజకవర్గాల్లోని రైతులు తమ పొలాల్లో చేసుకున్న పనులకుగాను ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ నిధులు వారం రోజుల్లోపు రైతుల ఖాతాల్లోకి జమ అవుతాయని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తెలిపారు. శనివారం ఆయన విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ పి.వి.ఆర్.యం.రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయిన అనంతరం విలేఖరులకు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ 2019 నుండి ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన నిధులు చెల్లించలేదని రైతుల ఖాతాల్లోకి జమ చేయాలని పి.వి.ఆర్.యం.రెడ్డిను కోరగా వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని అవసరమైన నిధులు మంజూరుచేసి రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ఆయన భరోసా ఇచ్చారన్నారు. జిల్లాలో వాటర్‌షెడ్ల నిర్మాణం, వాటికి సంబంధిత ఇతరత్రా పనులు చేపట్టాలని వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ పి.వి.ఆర్.యం.రెడ్డిను కోరినట్లు ఎమ్మెల్సీ తెలిపారు. అనంతపురం జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతం కావడంతో వాటర్‌షెడ్ల నిర్మాణం రైతులకు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందని ఆయనకు వివరించడం జరిగిందన్నారు. దీంతో స్పందించిన ఆయన జిల్లా అధికారుల నుండి నివేదికలు తెప్పించుకొని పనులు చేపడతామని ఆయన చెప్పారని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి వివరించారు.

## వైభవంగా శ్రీవారి పల్లకీ ఉత్సవం

-శ్రీ లక్ష్మినరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు

**ఉరవకొండ, జూన్ 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం జేష్ఠ శుద్ధ నవమి శనివారం సాయంత్రం శ్రీవారి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి ్చన ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


శ్రీవారి పల్లకి ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

## ఎవరూ దొంగలించలేని విలువైన సంపద చదువు..!

-విద్యార్థులకు పద్మ ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి


కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, జూన్ 10 ప్రభాతవార్త :** తమ పిల్లలకు ఆస్తి పాస్తులు ఇవ్వడంకంటే వారికి చదువు చెప్పించి విద్యావంతులు చేయ డంపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని ఎవరూ దొంగలించలేని విలువైన సంపద చదువు ఒక్కటేనని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలో 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కనగల శ్రీ రాధాకృష్ణ కళ్యాణ మండపంలో శనివారం 10వ తరగతి, ఇంటర్‌లో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన పద్మశాలి విద్యార్థులకు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మ ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం పద్మశాలి సంఘం అధ్యక్షులు పెనుగొండ్ల వెంకటేశులు అధ్యక్షతన అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డితోపాటు ఎంపీపీ చందా చంద్రమ్మ, మేజర్ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, వార్డు సభ్యులు వశికేరి మల్లికార్జున, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కె.గోవిందు, టౌన్ బ్యాంకు అధ్యక్షులు సాదు కుళ్లాయిస్వామి, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు సప్తగిరి మల్లికార్జున, జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్, నిస్వార్థ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్ తదితరులు ముఖ్య అతిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 10వ తరగతిలో ప్రతిభ కనబర్చిన కుంటుమల్ల కార్తీక్, పులిపాటి ఉదయ్‌కుమార్, కాసుల రామ్‌తేజ, ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు దేవిరెడ్డి నందిని, ఎంబీబీఎస్ విద్యార్థిని నాగమల్లి వర్షతోపాటు పెనుగొండ్ల నాగేశ్వరి, గుడిపాటి సుప్రియ, గుడిపాటి దినేష్, మద్దా అమృత, నాగమల్లి శివ, నవీన్‌లకు పద్మ ప్రతిభ నగదు పురస్కారాలు అందించి సన్మానించారు. వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి ఎంతో ప్రాధాన్యతనిస్తూ ఎన్నో పథకాలను అమలు చేస్తోందని, నాడు-నేడు కింద పాఠశాలలు, కళాశాలల కార్పొరేట్, ప్రైవేటు కాలేజీల కంటే మెరుగ్గా తీర్చిదిద్దుతోందని వాటిని వినియోగించుకొని కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు తిరువీధుల వెంకటేష్, కోశాధికారి నాగమల్లి నగేష్, కమిటీ సభ్యులు పెనుగొండ్ల క్రిష్ణమూర్తి, కాసుల ఆంజినేయప్రసాద్, మద్దా రామాంజినేయులు, శిరసాల సుదర్శన్, బోద మల్లేసి, కాసుల శ్రీధర్, ఎం.సి.నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు పద్మ ప్రతిభ పురస్కారాలు ఇచ్చి సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఇతర ముఖ్య అతిధులు, పద్మశాలి కుల పెద్దలు

**మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, సర్పంచ్ మీనుగ లలితకు సన్మానం:**

పట్టణంలో భావనరుషి బద్రావతి దేవాలయం, కళ్యాణ మండపం నిర్మాణానికిగాను ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ పబ్లిక్ పర్పస్ స్థలం 20 సెంట్లను కేటాయించినందుకుగాను కృతజ్ఞతగా పద్మశాలి సంఘం మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డితోపాటు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, యం.బసవరాజు దంపతులు, ఎంపీపీ చందా చంద్రమ్మలను ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా వారు స్థానిక రాధాకృష్ణ కళ్యాణ మండపం పక్కనే స్థలం కేటాయించి పంచాయతీలో తీర్మాణం చేసిన ప్రతిని సంఘం బాధ్యులకు ఈ సందర్భంగా అందజేశారు.

## నేడు మోడల్ స్కూల్ నందు ప్రవేశ పరీక్ష

**అమరాపురం,జూన్ 10,ప్రభాతవార్త:**

అమరాపురం మోడల్ స్కూల్ నందు ఆరోతరగతి ప్రవేశానికి నేడు ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఓబులపతి తెలిపారు.ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తున్నట్లు,కావున విద్యార్థులు నిర్ణిత సమయంలో హాజరు కావాలని అయన కోరారు.

# జూలై 30లోగా ఈ ఫైలింగ్ చేయించాలి


సంఘం అధ్యక్షులు మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, జూన్ 10 ప్రభాతవార్త :** గుత్తి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు జూలై 30లోగా ఈ ఫైలింగ్ చేయించాలని పెన్షనర్ల సంఘం అధ్యక్షులు అబాబకర్, కార్యదర్శి కుల్లాయిబాబులు పేర్కొన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో పెన్షనర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేనిపక్షంలో ఫెనాల్టీ పడుతుందన్నారు. అదేవిధంగా ఎవరైతే ఫారం-16 సమర్పించారో వారు మాత్రం ఈ ఫైలింగ్ చేయించుకోవాలన్నారు. అనంతరం మృతి చెందిన రిటైర్డ్ వైద్యవస్తరణ అధికారి కదిరప్ప మృతికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మినారాయణరెడ్డి, ఫకృద్ధిన్, నాగేష్, మాబుసాబ్, తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులపై విద్యుత్ చార్జీల భారం


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**ధర్మవరం,జూన్ 10,ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్య ప్రజలు కరెంట్ బిల్లులు ముట్టుకుంటే షాక్ కొడుతున్నాయని,వైసీపీ ప్రభుత్వం ప్రజలపై వివిధ రకాల పన్నుల రూపెనా,చార్జీల వసూలు చేస్తున్నారని తెదాపా నాయకులు విమర్శించారు.ధర్మవరం పట్టణంలోని స్థానిక పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెదాపా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో ప్రతి ఏడాది 15 శాతం ఇంటిపన్ను పెంపు,దేశంలో ఎక్కడా లేని విధంగా చెత్త పన్ను విధింపు,కరెంటు చార్జీలు 9 సార్లు పెంపు.ఆర్టీసీ చార్జీలు రెండు సార్లు పెంపు ఇలా రకరకాల పెంపుతో ఈ ప్రభుత్వం సామాన్య ప్రజల నడ్డి విరుస్తోందని టీడీపీ నాయకులు వైసీపీ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. రాష్ట్రంలో ప్రజా కంటక ప్రభుత్వం పరిపాలిస్తోందని ఈ ప్రభుత్వానికి ఇక 10 నెలల్లో నూకలు చెల్లనున్నాయని ఈ సందర్భంగా టీడీపీ నాయకులు వైసీపీ తీరును విమర్శించారు.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో విద్యుత్ అదనపు చార్జీల పేరిట 57 కోట్ల రూపాయలు ఆదనంగా వసూలు చేసింది.2014-19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం అదికారంలో ఉన్న ఐదు సంవత్సరాలలో లోటు బడ్జెట్ ఉన్న కూడా విద్యుత్ చార్జీలు నయాపైసా కూడా పెంచకపోగా ప్రజలకు,రైతులకు, పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించామని నాయకులు గుర్తు చేశారు.పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని లేని పక్షంలో టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజలతో మమేకమై ప్రజా ఉద్యమం చేపడతామని వైసీపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని,అధికారంలోకి వచ్చిన వేంటనే పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కమతం కాటమయ్య,కాచర్ల కంచెన్న,కేసి, శ్రీనివాసులు రాళ్లపల్లి,షరీఫ్,అంబటి సనత్ కుమార్,మేకల రామాంజనేయులు,చింతపులుసు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఆరోగ్య ఉపకేంద్రంకి రహదారి కల్పించండి


నిరసన తెలుపుతున్న దృశ్యం

**ధర్మవరం,జూన్ 10,ప్రభాతవార్త:** పట్టణంలోని రామ్ నగర్‌లోని ఆరోగ్య ఉప కేంద్రానికి రహదారి కల్పించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఇటీవల కురి సిన తెలికపాటి వర్షానికి ఆరోగ్య ఉపకేంద్రానికి వెళ్లే మార్గంలో నిలచి ఉన్న నీటిలో నిలబడి వినూత్న నిరసన తెలియచేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య ఉపకేద్రానికి ప్రతి రోజు చుట్టుపక్కల నుంచి చాలా మంది పేద ప్రజలు వైద్యం కోసం వస్తుంటారు.కానీ రహదారి గుంతలమైయి ఉండటం వలన కొద్దిపాటి వర్షం వస్తే నీరు అలాగే నిలబడి,దాంతో స్త్రీలు, పిల్లలు,వృద్దులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.రోడ్డు సౌకర్యం కల్పించాలని గతంలో మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా కూడా పట్టించుకోలేదు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రహదారి సౌకర్యం కల్పించాలని బిజెపి డిమాండ్ చేస్తున్నది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జింకా చంద్రశేఖర్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు,అసెంబ్లి కన్వీనర్ గోపాల్‌రెడ్డి,చేనేత సెల్ రాష్ట్ర కమిటీ సభ్యులు గుండా పుల్లయ్య,శంకర్,చంద్రశేఖర్,సోషియల్ మీడియా కరీంనగర్ జిల్లా కార్తిక్,గూడూరు నారాయణస్వామి,పుట్లూరు నర్సింహులు,శేఖర్,రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం

**అమరాపురం,జూన్ 10,ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలను అమాంతంగ పెంచి సామాన్య ప్రజలు ఎమి కొనలేని స్థితిలో ఉన్నారని నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్ అవేదన వ్యక్తం చేశారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగేళ్ల పాలనలో 6 సార్లు రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచారు.నిర్మాణాల మార్కెట్ విలువలను పెంచారు.కమర్షియల్ కాంప్లెక్స్‌ల ప్రత్యేక పెంపుదల 13 శాతం నుంచి 75 శాతం వరకు రిజిస్ట్రేషన్ చార్జీలను బ్రింగ్స్ సామాన్య పేద మధ్యతరగతి కుటుంబాలపై పెను భారం ప్రభుత్వం మోపిందని,పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలను తగ్గించకపోతే సామాన్య పేద ప్రజలు నోటిలో మట్టి కొట్టిన వారవుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు.


ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్

## శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి


ధృవీకరణ పత్రం అందుకుంటున్న దృశ్యం

**అమరాపురం, జూన్ 10,ప్రభాతవార్త:** అమరాపురం జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి శ్రీకాళహస్తిలో ఆధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయితీ రాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జడ్పిటిసిలకు ఇచ్చిన శిక్షణా కార్యక్రమం నందు విధులు, బాధ్యతలతో పాటు,వారికున్న హక్కులను వివరించినట్లు జడ్పిటిసి తెలిపారు.శిక్షణలో పాల్గొన్న సభ్యులకు ధృవికరణ పత్రాలను అందజేశారు.

07ATP10_07ATP10.qxd 10-06-2023 PM 11:09 Page 1



## పెద్దమ్మతల్లి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జూన్ 10 ప్రభాతవార్త**



పూజల్లో పాల్గొన్న కేతిరెడ్డి ← సాయిప్రతాప్‌రెడ్డి

పట్టణంలోని నందలపాడులో శనివారం జరిగిన పెద్దమ్మతల్లి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## బాలకృష్ణ జన్మదినం సందర్భంగా అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న బాలకృష్ణ అభిమానులు

**యాడికి, జూన్ 10 ప్రభాతవార్త**

సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు శనివారం రాయలచెరువులోని లీలావతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎన్‌బికె ఫ్యాన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు నగరి రంగడు మాట్లాడుతూ సినీరంగంలో, రాజకీయ రంగంలో, క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా నందమూరి బాలకృష్ణ అందిస్తున్న సేవలు అనిర్వచనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌బికె ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు బాలకృష్ణ, కడ్డీల నాగేంద్ర, పోలా రామాంజినేయులు, గోగుల నాగరాజు, రాఘవేంద్రప్రసాద్, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి, విక్రమ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

**యాడికి, జూన్ 10 ప్రభాతవార్త**



బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అభిమానులు, టిడిపి నాయకులు

యాడికి మండల కేంద్రంలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద సినీనటుడు బాలకృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా అభిమానులు, టిడిపి నాయకులు మాట్లాడుతూ సినీ నటుడు బాలకృష్ణ సినిమాలో నటిస్తూ, రాజకీయాల్లో రాణిస్తూ, మరోపక్క సంఘసేవ కార్యక్రమాలు చేయడంలో ముందుంటారన్నారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిని హైదరాబాద్‌లో స్థాపించి వేలాది మందికి ఉచిత వైద్యం అందిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ అభిమాన సంఘం మండల అధ్యక్షులు రంగడు, పట్టణ అధ్యక్షులు కంచర్ల రాఘవేంద్ర, కార్యదర్శి కడ్డీల నాగేంద్ర, రామాంజి, టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు, దడియాల ఆది, లక్ష్మణ్, నీలకంఠారెడ్డి, హరి, రామాంజి, బాలచంద్ర, తిప్పారెడ్డిపల్లి ఆదినారాయణ, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

## తిమ్మాపురంలో భూముల రీ సర్వేపై గ్రామసభ

**యాడికి, జూన్ 10 ప్రభాతవార్త**



భూముల రీ సర్వే వల్ల కలుగు ప్రయోజనాల వివరిస్తున్న డిప్యూటి తహశీల్దార్

మండలంలోని వేములపాడు గ్రామ పంచాయతీలోని తిమ్మాపురం గ్రామంలో శనివారం గ్రామ రైతులతో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటి తహశీల్దార్ రాజకుమార్, పలువురు రెవెన్యూ సిబ్బంది భూముల రీ సర్వే నిర్వహించుకోవడం వల్ల కలుగు ప్రయోజనాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం క్షేత్రస్థాయిలో వెళ్లి భూముల రీ సర్వలో అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం విఆర్ఒ కుమార్, సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత మెగా వైద్య శిబిరం



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

**యాడికి, జూన్ 10 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మెయిన్ బజార్ లోని దేవిశెట్టి చిన్న రామయ్య కళ్యాణమండపంలో ఆదివారం వాసవిసేవాసంఘం ఆధ్వ ర్యంలో సహారీమల్టీ స్పెషాలిటీ వైద్యశాల వారి సౌజన్యంతో మెగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సేవాసంఘం వారు తెలిపారు. ఈ మెగా వైద్యశిబిరంలో బిపి, షుగర్, ఈసిజి, సిపిఆర్, ప్రత్యేక మహిళా గైనకాలజిస్ట్ చేత స్త్రీల సమస్యలు, తదితర వాటిని వైద్యనిపుణుల ఆధ్వర్యంలో నిర్వ హించనున్నట్లు వాసవి సేవాసంఘం సభ్యులు తెలిపారు. ఈ శిబిరానికి హాజ రయ్యే వారు తప్పనిసరిగా ఆధార్‌కార్డు తీసుకుని రావాలని వారు తెలిపారు.

## బావిలో ఈతకు వెళ్లి యువకుడు మృతి

**యాడికి, జూన్ 10 ప్రభాతవార్త**

యాడికి మండల కేంద్రానికి చెందిన దూదేకుల జహీరాబీ, దూదేకుల మోహన్‌ల దంపతుల కుమారుడైన మెకానిక్ హనీఫ్‌బాష (20) శనివారం సరదాగా ఈతకు వెళ్లి నీటి బావిలో ఊపిరి ఆడక మృతి చెందినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ముగ్గురు సంతానంలో పెద్దవాడు హనీఫ్‌బాష. శనివారం కోనలో స్నేహితుడు పెళ్లికి వెళ్లి తనతో పాటు మరో ఇద్దరు స్నేహితులైన మారుతి, మల్లికార్జునలతో పాటు యాడికి గ్రామానికి చెందిన తిరిగి వస్తూ ఉప్పలపాడు సమీపంలో వున్న బావిలో సరదాగా ఈత కొడదామని బావిలోకి దిగారు. పైకి రాలేక నీటిలో మునిగిపోవడంతో అది గమనించిన అతని స్నేహితులు అక్కడ సమీపంలో వున్న యాడికికి చెందిన షఫీ మరో కొంత మంది కలిసి బావిలోకి దిగి బయటకు తీయగా హనీఫ్‌బాష మృతి చెందినట్లు తెలుసుకున్నారు. ఈ వార్తను తెలుసుకున్న తల్లిదండ్రులకు సంఘటనా స్థలానికి చేరుకుని హనీఫ్‌బాష మృతదేహంపై పడి బోరున విలపించారు. అనంతరం తండ్రి దూదేకుల మోహన్ ఫిర్యాదును స్వీకరించినట్లు ఎస్ఐ తెలిపారు.



మృతి చెందిన హనీఫ్‌బాషా

## ముగిసిన వేసవి శిక్షణా తరగతులు

**తాడిపత్రిఅర్బన్, జూన్ 10 ప్రభాతవార్త**



విద్యార్థులకు బహుమతులు అందచేసిన దృశ్యం

పట్టణంలోని గ్రంథాలయంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ శిక్షణా తరగతులు మే 8 నుండి ప్రారంభమై 35 రోజుల పాటు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి బి. రవికుమార్‌నాయుడు ఆధ్వర్యంలో గ్రంథాలయం లో వేసవి శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంఇఒ నాగరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎస్. వీరారెడ్డి, కె. సేతు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు చిన్నతనం నుండి గ్రంథాలయాలకు వచ్చి పుస్తకపఠనం అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ చినిగిన చొక్కా అయినా తొడుక్కో - ఒక మంచి పుస్తకం కొనుక్కో అని ఒక మంచి నేస్తం పుస్తకం విలువను పుస్తకం ఆవశ్యకతను తెలియచేశారు. పుస్తకాలు చిన్నప్పటి నుండి చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. నేటి చరిత్ర బావితరాలకు అందించే ఒక అద్భుతమైన రూపమే పుస్తకమన్నారు. అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానమనే జ్యోతిని మనలో వెలిగించి ముందుకు నడిపే సాధనమే పుస్తమని తెలియచేశారు. అనంతరం వేసవి శిక్షణా తరగతుల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రముఖుల చేత బహుమతులు ప్రదానం చేశారు. పిల్లలకు బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఈ నెల 19న కలెక్టరేట్ ముట్టడి



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

**పెద్దపప్పూరు, జూన్ 10 ప్రభాతవార్త**

మండలంలోని కుమ్మెత గ్రామంలోని శ్రీచౌడేశ్వరితల్లి దేవాలయం, నరసాపురంలోని శ్రీరాముల ఆలయంలో శనివారం చేనేత కార్మికుల సమావేశాలను నిర్వహించారు.

ఈ సందర్భంగా చేనేత ఐక్యకార్యాచరణ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నీలూరి రుషింగప్ప మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాని న్ని చేపడతామన్నారు. ఇందులో భాగంగా మన జిల్లాలో ఈ నెల 19వతేదీన చేనేత కార్మికులు పాల్గొని జిల్లాలోని చేనేత కార్మికుల సమస్యలు జిఎస్‌టి పూర్తిగా తొలగించాలని, 11 రకాల చేనేత రిజర్వేషన్ యాక్ట్ అమలు చేయాలని, నేతన్న నేస్తం అర్హులైన వారందరికి ఇవ్వాలని, అలాగే ఉపవృత్తులు షెడ్డు కార్మికులకు ఇవ్వాలని, చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలకు వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసి మార్కెటింగ్ సౌకర్యం కల్పించి శాశ్వత పరిష్కారం చూపాలని అలాగే పట్టురాయితీ పునరుద్దరణ చేయాలని, పెద్దపప్పూరు మండల కేంద్రంలోని ఇందిరమ్మ పథకం కింద గతంలో వరద కారణంగా నష్టపోయిన చేనేత కార్మికులకు ఇంటి స్థలాలు ఏర్పాటు చేయాలని పవర్‌లూమ్స్‌పై అక్రమంగా చేనేత వస్త్రాలు తయారు చేస్తున్న యాజమానులపై చర్యలు తీసుకోవాలని, చేనేత కార్మిక కుటుంబాలకు 3 సెంట్ల స్థలం కేటాయించాలని, పక్కా గృహాలు వర్క్‌షెడ్లు నిర్మించాలని నేతన్న నేస్తం అర్హులైన వారికి అందించి ఉప వృత్తులు వారికి కూడా అమలు చేయాలని 11 డిమాండ్లతో ధర్నా చేపట్టడం జరుగుతుందని గోడపత్రికలు విడుదల చేశారు.

చేనేత కార్మికులు పాల్గొని ఈ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రంగనాయకులు, శివ, నారాయణ, మురళి, రామాంజినేయులు, రంగా, కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

## కర్ణాటక ప్రభుత్వం నిర్మిస్తున్న అప్పర్‌భద్ర, నవలి అక్రమ ప్రాజెక్టులను ఆపాలి

**-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, నారాయణస్వామి**



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి

**పెద్దవడుగూరు, జూన్ 10 ప్రభాతవార్త**

నీటి సాధనకై రైతుగర్జన ప్రచార జాతా పెద్దవడు గూరు మండలంలో శనివారం సిపిఐ సీనియర్ నాయకులు వై. సూర్య నారా యణరెడ్డి ప్రారంభించారు. ఈ కార్య క్రమానికి తాడిపత్రి సిపిఐ నియోజక వర్గం ఇన్‌చార్జ్ రంగయ్య అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. సూర్యనారాయణ, సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి. నారాయణస్వామి, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి డి. చిన్నప్పయాదవ్‌లు మాట్లాడుతూ తుంగభద్రకాలువ (హెచ్ఎల్‌సి)ను ఆధునీకరణ చేయాలని, హంద్రీనీవా కాలువ 5500 క్యూసెక్కుల నుండి 10 వేల క్యూసెక్కుల సామర్థ్యం పెంచాలని, అప్పర్‌భద్ర, నవలి ప్రాజెక్టులను ఆపాలని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, పంట నష్టపరహారం, పంట రుణాలు మాఫీ చేయాలని, హెచ్ఎల్‌సి కాలువల గండ్లుపడి, వంతెనలు పడిపోయి కాలువలు శిథిలావస్థకు చేరి నీటి ప్రవాహం ప్రతి సంవత్సరం తగ్గుతోందన్నారు. కావునా తక్షణమే కాలువలు ఆధునీకరణ చేయాలని పెద్దవడుగూరు నుండి దిమ్మగుడి, కండ్లగూడూరు. తెలికి, మేడిమాకులపల్లి, చింతలచెరువు తదితర గ్రామాల్లో ప్రచారజాత నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నప్ప, కార్యవర్గసభ్యులు పెద్దయ్య, మండల కార్యదర్శి వెంకటరాముడుయాదవ్, సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, మండల సహాయ కార్యదర్శి పోలా రంగస్వామి, లింగన్న, నారాయణ, ఉసేన్‌పీరా, గౌడ్, ముత్యాల్‌రెడ్డి, రంగనాయకులు, నాగరంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని విద్యార్థి మృతి

**కదిరి, జూన్ 10 ప్రభాతవార్త**

పట్టణంలోని శివాలయం వీధిలో నివాసంలో ఉండే విద్యార్థి తరుణ్ (15) ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. గమనించిన స్థానికులు బంధువులు హుటాహుటిన కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని తరలించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసుకని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## షాక్ కొడుతున్న కరెంటు బిల్లులు

- ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాగేసుకుంటున్న జగన్
- విలేకరుల సమావేశంలో మండిపడ్డ టిడిపి నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, జూన్ 10, ప్రభాతవార్త**

జగన్‌రెడ్డి లూఠీ, అవినీతి కారణంగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులకు కరెంటు బిల్లులు షాక్ కొడుతున్నాయని టిడిపి నాయకులు జగన్ పాలనపై మండి పడ్డారు. తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆదేశాలతో శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో కన్వీనర్ జయచంద్ర ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిఎన్‌టియుసి అధ్యక్షుడు నిజాం, మాజీ కన్వీనర్ రాజారెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షుడు షాను, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మండోజి ఆరీఫ్‌ఖాన్, మండల మహిళా ప్రధాన కార్యదర్శి మస్తానమ్మ, టిడిపి నాయకులు దారా నాగేంద్రలు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ పాలన పిచ్చి తుగ్లక్ పాలనను తలపిస్తోందన్నారు. ఒక వైపు సంక్షేమం పేరుతో బటన్ నొక్కుతూ మరో వైపు ధరలు పెంచి అన్ని వర్గాల ప్రజల నెత్తిన శఠగోపం పెడుతున్నాడన్నారు. ఇచ్చేది కొంత లాక్కొనేది కొండంతగా జనగ్ పాలన సాగుతోందన్నారు. జూన్ మాసంలో వచ్చిన విద్యుత్ బిల్లులు చూస్తే షాక్ తగులుతోందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ట్రూప్ చార్జీలు, ఇంధన చార్జీలు, సర్ చార్జీలు, కష్టమర్ చార్జీలు పేరుతో బాదుడే బాదుడు షురూ చేశాడన్నారు. టారిఫ్‌ల కుదింపు, స్లాబుల మార్పు, ఫిక్స్‌డ్ ఛార్జ్జలు, అదనపు డిపాజిట్ల రూపంలో జగన్ 7 సార్లు విద్యుత్ చార్జీలను పెంచి వినియోగదారులపై రూ 57,188 కోట్లు భారాన్ని మోపాడన్నారు . గత చంద్రబాబు పాలనలో 9259 మెగావాట్ల సామర్థ్యాన్ని 19080 మోగావాట్లకు పెంచి మిగులు విద్యుత్ ఉండేదన్నారు. అయితే జగన్ పాలనలో ఒక్క యూనిట్ కూడా పెంచిన పాపాన పోలేదన్నారు. 73 ఏళ్ల ఆంధ్రప్రదేశ్ చరిత్రలో 20 మంది ముఖ్యమంత్రులు 7 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తే చంద్రబాబు 15 వేల మెగావాట్ల విద్యత్ ఉత్పత్తి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఏపిలో జగన్ పాలనకు ముందు తరువాత ఎలాంటి మార్పులు జరిగాయో ప్రజలు ఒక్కసారి ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో కోతలు లేని కరెంటు ఇవ్వాలని, విద్యుత్ కొనగోళ్లలో అవినీతిపై, అవినీతి కోసం పెడుతున్న మోటార్లకు మీటర్లను, పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు అంజన్‌రెడ్డి, సాంబశివారెడ్డి, గంటా శ్రీనివాసులు, డ్రిప్పు నాగరాజు, కంచి సురేష్, మల్లాపల్లి ఓబులరెడ్డి, ఉత్తప్ప, ఎస్సీ సెల్ నరసింహులు, షబ్బీర్, వెంకటేష్ నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఇదే సందర్భంలో మండల మహిళా ప్రధాన కార్యదర్శి మంకముతక మస్తానమ్మ జన్మదినం సందర్భంగా కేక్ కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు మస్తానమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

## సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం



సమావేశంలో మాట్లాడుతున్న రాం ప్రసాద్‌నాయక్

**కదిరి, జూన్ 10 ప్రభాతవార్త**

ఎస్సీ, ఎస్టీ, బిసి హాస్టళ్లలో పౌష్టికమైన ఆహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని జివి హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంప్రసాద్‌నాయక్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వెనుకబడిన తరగతులకు చెందిన ద్యార్థులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పెద్ద పీట వేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా

**కదిరి, జూన్ 10 ప్రభాతవార్త**

సినీ హీరో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. శనివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బసవతారక క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా విశిష్ట సేవలు అందిస్తున్న నందమూరి బాలకృష్ణ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శంకర్, సోమ్లానాయక్, అబ్దుల్ ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలక్రిష్ణ జన్మదిన వేడుకలు



జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టిడిపి శ్రేణులు

**ఓబుళదేవరచెరువు, జూన్ 10, ప్రభాతవార్త**

మండలంలోని కొండకమర్ల టిడిపి కార్యాలయంలో ప్రముఖ సినీ హీరో, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలక్రిష్ణ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తెలుగు రైతు హిందూపురం పార్లమెంటరీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జాకీర్ అహ్మద్, జిల్లా ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి బడిసం రామాజనేయులు, పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి జయచంద్రారెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు కొండే ఈశ్వరయ్య, నియోజకవర్గ మైనార్టీ సెల్ కార్యదర్శి ఇర్షాద్‌ల ఆధ్వర్యంలో భారీ కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాదిక్‌వలి, చిన్నరాయుడు, సంగాల శ్రీనివాసులు, కేశవ, ఇమ్రాన్, రాజారెడ్డి, లక్ష్మీరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దోచుకో.... దాచుకో అన్న చందంగా వైసీపీపాలన

- విలేకర్ల సమావేశంలో టీడీపీ నాయకలు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**నల్లమాడ జూన్ 10 ప్రభాతవార్త,**

వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని దోచుకో... దాచుకో అన్న చందంగా పాలన సాగుతోందని, వైకాపా పాలనకు రానున్న సార్వత్రిక ఎన్నికలో చరమగీతం పాడాలని జిల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ మైలేశంకర పేర్కొన్నారు. శనివారం మైలేశంకర నివాసగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రంలో విద్యుత్ రంగం నిర్వీర్యమైందని, ఫలితంగా రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంపు, విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోందని, జగన్‌మోహర్‌రెడ్డి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని, దీంతో రాష్ట్రంలో సామాన్య ప్రజలు జీవన విధానం అస్థవ్యస్తంగా మారిందన్నారు. వైకాపా పాలన అంతం కావాంటే ప్రజల్లో చైతన్యం, తిరుగుబాటు రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో నామమాత్రంగా డబ్బులు విదిల్చి విద్యుత్ చార్జీలు, పన్నులు, నిత్యావసర సరుకులు దరలు పెంచడం ద్వార ప్రజల నుంచి రెట్టింపు మొత్తం వసూలు చేస్తోందని, సంక్షేమ పథకాల ప్రచారానికి వేలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలపై దౌర్జన్యాలు, అక్రమాలు, భూ దందాలు పెరిగిపోయి ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలకు స్వస్తి పలకకపోతే టీడీపీ చూస్తూ ఊరుకునేది లేదని, తీవ్ర పరిణామాలు తప్పవని పాలకులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బుట్టి నాగభూషణంనాయుడు, పుట్లరవి, నాగేనాయక్, శివారెడ్డి, అబ్బాస్, బాబావలి, అరవిందు, శ్రీనివాసరెడ్డి, ప్రతాప్, కేశవరెడ్డి, మహేష్, అగ్గిరాముడు ఈశ్వరయ్య, విష్ణు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా 'సామకోటి' జన్మదిన వేడుకలు



అభిమాలను మధ్య జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న సామకోటి

**నల్లమాడ జూన్ 10 ప్రభాతవార్త,**

కష్టాల్లో ఉన్న వారికి అన్ని విధాలా ఆదుకుంటూ పేదల గుండెల్లో గుడికట్టుకున్న టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ 43వ జన్మదిన వేడుకలను శనివారం పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. గ్రామస్తులు, అభిమానులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్న సామకోటిఆదినారాయణ మొదట అభిమానులు, నాయకులతో కలిసి బుక్కపట్నం, నల్లమాడ, పుట్టపర్తి ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన 43 కిలోల కేక్‌ను సామకోటి ఆదినారాయణ అభిమానుల మధ్య కేక్ కట్ చేసి బ్రెడ్డు ముక్కలను అభిమాలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి ఆర్థికసాయం అందించడంతో పాటు దేవాలయాల నిర్మాణానికి ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన నాకు తనపై ఎనలేని ఆదరాభిమానాలు చూపుతున్న ప్రజలకు ఎప్పటికీ మా కుటుంబం రుణపడి ఉంటానన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, ప్రజల సహకారంతో గ్రామంలో మౌలిక సదుపాయల ఏర్పాటుకు తన సొంత నిధులను వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం సామకోటి అభిమానుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుట్టి నాగభూషణం నాయుడు, పుట్లరవి, నాగేనాయక్, ప్రతాప్, కిరణ్, కేశవరెడ్డి, మహేష్, విష్ణు, భువనేశ్వరరెడ్డి, అరవిందు, ఈశ్వరయ్య పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## వివాహవేడుకకు హాజరైన బాణా నాగేశ్వర్‌రెడ్డి



వివాహ వేడుకలో పాల్గొన్న బాణా నాగేశ్వర్‌రెడ్డి, నబీరసూల్

**తాడిపత్రిరూరల్, జూన్ 10 ప్రభాతవార్త**

మండలంలోని ఆలూరుకోనలో శనివారం జరిగిన వివాహ వేడుకతో పాటు కేశఖండన కార్యక్రమానికి తాడిపత్రి పట్టణంలోని పురాతన శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయ కమిటీచైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నూర్‌బాషా (దూదేకుల) సేవా సంఘం అధ్యక్షులు కోటేగంటి నబీ రసూల్ పాల్గొన్నారు.

## డ్రాయింగ్ పోటీల్లో విజేత సుంకర బాలాజి



బాలాజీకి అవార్డు అందజేస్తున్న ముఖ్యఅతిథులు

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 10 ప్రభాతవార్త**

సమ్మర్ క్యాంపు ముగింపు సందర్భంగా అనంతపురం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన ముగింపు వేడుకలకు జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, గ్రంథాలయ ఛైర్ పర్సన్ ఉమామోహన్‌రెడ్డి, జిల్లా జడ్పీఛైర్ పర్సన్ జిల్లా సహకార బ్యాంక్ ఛైర్‌పర్సన్ లిఖితలు హాజరయ్యారు. డ్రాయింగ్ పోటీల్లో విశేష ప్రతిభ కనబరచి విజేతగా నిలిచిన సరస్వతి విద్యామందిర్ స్కూల్ విద్యార్థి సుంకర బాలాజికి ముఖ అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందించారు.

